## సోషల్ (స్కూల్ అసిస్టెంట్)

# జాగ్రఫీ – ప్రణాళిక

సంపూర్ణ భూగోళశాస్త్ర పరిజ్ఞానంపై గత డీఎస్సీలో అన్ని పాఠ్యాంశాల నుంచి ప్రశ్నలు వచ్చాయి. గత పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నల సరళి ఆధారంగా ఈ కింది అంశాల నుంచి అత్యధిక ప్రశ్నలు వస్తాయని ఆశించవచ్చు.

**భూగోళశాస్త్ర పాఠ్యాంశాలు:**

- ప్రపంచ భూగోళ శాస్త్రం
- భారతదేశ భూగోళ శాస్త్రం
- ఆంధ్రప్రదేశ్ భూగోళశాస్త్రం
- ప్రకృతి వైపరీత్యాలు

## ప్రపంచ భూగోళ శాస్త్రం

ఇందులోని అంశాల ఆధారంగా ప్రపంచ భౌగోళిక సమగ్ర స్వరూపంపై అవగాహన పెంపొందించుకోవచ్చు. ఈ విభాగం నుంచి విశ్లేషణాత్మక ప్రశ్నలు వస్తాయి. ప్రణాళికాబద్ధంగా చదివితే వీటికి తేలిగ్గానే సమాధానాలు గుర్తించవచ్చు.

**పాఠ్యాంశాలు:**

**భూస్వరూప శాస్త్రం:** విశ్వం; నక్షత్రాలు; సౌర కుటుంబం; భూమి– దాని పొరలు; భూ–చంద్ర వ్యవస్థ; భూ స్వరూపాలు (పర్వతాలు, పీఠభూములు, మైదానాలు); భూకంపాలు; అగ్ని పర్వతాలు; శిలలు; క్రమక్షయ భూ స్వరూపాలు.

**శీతోష్ణస్థితి శాస్త్రం:** వాతావరణం; వాయువులు–సంఘటనం; ఉష్ణోగ్రత; ఆర్ద్రత; వాతావరణ పీడనం; మేఖలనం; పవనాలు; అవపాతం; ప్రపంచ ప్రకృతి సిద్ధ మండలాలు.

**సముద్ర శాస్త్రం:** సముద్ర భూస్వరూపాలు; మహా సముద్రాలు; ఉష్ణోగ్రత; లవణీయత; సముద్ర ప్రవాహాలు.

**ఖండాలు:** ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, ఐరోపా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, అంటార్కిటికా.

- అభ్యర్థులు ప్రధానంగా సౌర కుటుంబం, భూ స్వరూపాలు,భూ–చంద్ర వ్యవస్థ,ప్రపంచ ప్రకృతి సిద్ధ మండలాలు, ఖండాలు, మహా సముద్రాలు వంటి అంశాలపై దృష్టిసారించాలి. ప్రిపరేషన్‌కు ఆరో తరగతి నుంచి ఇంటర్ స్థాయి పాఠ్యపుస్తకాలను ఉపయోగించుకోవాలి.

- **సప్తర్షి మండలాన్ని ఏమంటారు?**

  ఎ) ఆర్సా మేజర్ బి) సిరియస్ సి) ఎప్సిలాన్ అరిగా డి) హైడ్రా

  **సమాధానం:** ఎ

- **హేలీ తోకచుక్క ఎన్నేళ్లకు ఒకసారి కనిపిస్తుంది?**

  ఎ) 72 బి) 74 సి) 76 డి) 78

  **సమాధానం:** సి

- **భూమి సూర్యునికి చాలా దూరంగా ఉండే రోజు?**

  ఎ) జనవరి 3 బి) జూలై 4 సి) సెప్టెంబర్ 23 డి) మార్చి 21

**సమాధానం:** బి

- **టైటాన్.. దేనికి ఉపగ్రహం?**

ఎ) గురుడు  బి) అంగారకుడు  సి) శని  డి) బుధుడు

**సమాధానం:** సి

- **ప్రపంచమంతా రాత్రింబవళ్లు సమానంగా ఉండే రోజులు?**

ఎ) మార్చి 21, సెప్టెంబర్ 23  బి) జూన్ 21, డిసెంబర్ 22

సి) మార్చి 22, సెప్టెంబర్ 21  డి) పైవేవీ కావు

**సమాధానం:** ఎ

- **సౌర కుటుంబాన్ని కనుగొన్న శాస్త్రవేత్త?**

ఎ) కెప్లర్  బి) కోపర్నికస్  సి) గెలీలియో  డి) ఎరటోస్తనీస్

**సమాధానం:** బి

- **అక్షాంశ రేఖల వల్ల మనకు తెలిసేది?**

ఎ) వివిధ ప్రాంతాల కాల వ్యత్యాసం  బి) వర్షాలు కురిసే నెలలు

సి) ఒక ప్రదేశ శీతోష్ణస్థితి  డి) ఒక ప్రదేశంలోని పంటలు

**సమాధానం:** సి

- **ప్రపంచంలో అత్యధిక స్థానిక కాలాలు గల దేశం?**

ఎ) యూఎస్ఏ  బి) రష్యా  సి) జర్మనీ  డి) భారతదేశం

**సమాధానం:** బి

- **భూమిని మూడు పొరలుగా విభజించిన శాస్త్రవేత్త?**

ఎ) వాండర్ గ్రాచ్  బి) సుయెస్  సి) వెజనర్  డి) ఎవరూ కాదు

**సమాధానం:** బి

## భారతదేశ భూగోళ శాస్త్రం

**ఈ** అధ్యాయంలోని అంశాల ఆధారంగా భారతదేశ సమగ్ర భౌగోళిక స్వరూపంపై అవగాహన పెంపొందించుకోవచ్చు. ఇందులోని పాఠ్యాంశాలు.. భారతదేశం–ఉనికి; క్షేత్రీయ అమరిక; భూ స్వరూపాలు; శీతోష్ణస్థితి; సహజ ఉద్భిజ సంపద; మృత్తికలు; జనాభా; నీటి పారుదల, విద్యుత్‌శక్తి; వ్యవసాయం; ఖనిజ సంపద; పరిశ్రమలు; రవాణా సౌకర్యాలు; దర్శనీయ ప్రదేశాలు, అంతర్జాతీయ వ్యాపారం.

- ఇందులో ప్రధానంగా భారతదేశం– ఉనికి; శీతోష్ణస్థితి; భూస్వరూపాలు; మృత్తికలు; పరిశ్రమలు; నీటిపారుదల సౌకర్యాలు; వ్యవసాయం తదితర అంశాలపై దృష్టిసారించాలి.

- **భారత్, చైనా దేశాల్ని వేరు చేస్తున్న రేఖ?**

ఎ) రాడ్‌క్లిఫ్ బి) మెక్‌మోహన్ రేఖ సి) డ్యూరాండ్ డి) లైన్ ఆఫ్ కంట్రోల్

**సమాధానం: బి**

- **ఆరావళి పర్వతాలలో అత్యున్నత శిఖరం?**

ఎ) హిడెన్‌బర్గ్ బి) గురుశిఖార్ సి) దూప్‌ఘర్ డి) గౌరీ శంకర్

**సమాధానం: బి**

- **జార్ఖండ్‌లోని పీఠభూమి?**

ఎ) మైకాల్ బి) చోటానాగపూర్ సి) మాల్వా డి) మల్యద

**సమాధానం: బి**

- **ద్వీపకల్ప పీఠభూమిలో ఎత్తైన శిఖరం?**

ఎ) దొడబెట్ట బి) అనైముడి సి) మహేంద్రగిరి డి) నీలగిరి

**సమాధానం: బి**

- **లక్షదీవుల్లో అతిపెద్ద దీవి ఏది?**

ఎ) సుహేలి బి) కవరత్తి సి) మినికాయ్ ద్వీపం డి) కిల్టాన్

**సమాధానం: సి**

- **బెంగాల్ దుఃఖదాయనిగా పేరు పొందింది ఏది?**

ఎ) హుగ్లీ బి) కోసి సి) దామోదర్ డి) గండక్

**సమాధానం: సి**

- **భారతదేశంలో అధిక వర్షపాతం వేటివల్ల లభిస్తుంది?**

ఎ) ఈశాన్య రుతుపవనాలు బి) ప్రతి చక్రవాతాలు

సి) నైరుతి రుతుపవనాలు డి) తుపానులు

**సమాధానం: సి**

- **ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?**

ఎ) గ్వాలియర్ బి) డెహ్రాడూన్ సి) బెంగళూరు డి) నాగపూర్

**సమాధానం: బి**

## ఆంధ్రప్రదేశ్ భూగోళశాస్త్రం

ఇందులోని అంశాల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ భౌగోళిక సమగ్ర స్వరూపంపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకోవచ్చు. ఇందులోని అంశాలు: ఆంధ్రప్రదేశ్– ఉనికి; నైసర్గిక స్వరూపాలు; శీతోష్ణస్థితి; వరదలు– కరవుకాటకాలు; అడవులు; వ్యవసాయం; విద్యుత్‌శక్తి; ఖనిజ సంపద; పరిశ్రమలు; జనాభా; దర్శనీయ ప్రదేశాలు.

- ఈ విభాగంలో ఆంధ్రప్రదేశ్–ఉనికి; శీతోష్ణస్థితి; వరద లు–కరవు; పరిశ్రమలు; వ్యవసాయం; విద్యుత్; ఖనిజ సంపద తదితర ప్రధాన అంశాలపై అభ్యర్థులు దృష్టిసారించాలి.

- **గుంటూరు జిల్లాలోని అగ్నిగుండాల ఏ ఖనిజానికి ప్రసిద్ధి?**

ఎ) సీసం　　బి) రాగి　　సి) క్వార్ట్జ్　　డి) పైవన్నీ

**సమాధానం:** బి

- **ఆంధ్రప్రదేశ్‌లో మాంగనీస్ నిల్వలు అత్యధికంగా ఉన్న జిల్లా?**

ఎ) విజయనగరం　　బి) విశాఖపట్నం　　సి) శ్రీకాకుళం　　డి) తూర్పుగోదావరి

**సమాధానం:** సి

- **ద్రాక్షతోటలు అధికంగా ఉన్న రాయలసీమ జిల్లా?**

ఎ) కర్నూలు　　బి) అనంతపురం　　సి) చిత్తూరు　　డి) వైఎస్సార్ కడప

**సమాధానం:** బి

- **పొగాకు పరిశోధనా కేంద్రం ఎక్కడ ఉంది?**

ఎ) రాజమండ్రి　　బి) గుంటూరు　　సి) నర్సారావుపేట　　డి) అనకాపల్లి

**సమాధానం:** ఎ

- **హార్స్‌లీ కొండలు ఏ జిల్లాలో ఉన్నాయి?**

ఎ) కర్నూలు　　బి) విజయనగరం　　సి) తూర్పుగోదావరి　　డి) చిత్తూరు

**సమాధానం:** డి

## విపత్తుల నిర్వహణ

2012 డీఎస్సీలో విపత్తుల నిర్వహణకు సంబంధించిన ప్రశ్నలు వచ్చాయి. ప్రాణాలకు, నిర్మాణాలకు ప్రమాదకరంగా పరిణమించగల ప్రకృతిసిద్ధంగా సంభవించే ప్రక్రియలన్నింటినీ ప్రకృతి వైపరీత్యాలు అంటారు. దీని అధ్యయనంలో భాగంగా భారతదేశం, ఆంధ్రప్రదేశ్‌లో విపత్తుల నిర్వహణ సంబంధిత అంశాలను చదవాలి.

పాఠ్యాంశాలు: భూకంపాలు, తుఫానులు, సునామీలు, వరదలు, కరువులు, కొండచరియలు విరిగిపడటం తదితర అంశాలు ఉంటాయి. వీటి ప్రభావం, నష్టాలు- నివారణ వంటి అంశాలను చదవాలి.

- **జాతీయ విపత్తు కుదింపు దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?**

ఎ) జనవరి 29　　బి) నవంబర్ 29　　సి) అక్టోబర్ 29　　డి) ఆగస్టు 22

**సమాధానం:** సి

- **జాతీయ వరద నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సంవత్సరం?**

ఎ) 1954　　బి) 1952　　సి) 1953　　డి) 1951

**సమాధానం:** బి

- రాష్ట్రంలో అతిపొడవైన తీరరేఖ ఉన్న జిల్లా?

ఎ) కృష్ణా బి) విశాఖపట్నం సి) శ్రీకాకుళం డి) నెల్లూరు

**సమాధానం:** సి

- ఆసియా విపత్తు తగ్గింపు కేంద్రం ఎక్కడుంది?

ఎ) బ్యాంకాక్ బి) మనీలా సి) జకార్తా డి) కోబ్ (జపాన్)

**సమాధానం:** డి

- కింది వాటిలో జీవ సంబంధ విపత్తు ఏది?

ఎ) వడగండ్ల వాన బి) ఖనిజ సంబంధ మంటలు

సి) అంటు వ్యాధులు డి) చమురు సంబంధ విపత్తులు

**సమాధానం:** సి

- పదో పంచవర్ష ప్రణాళిక ప్రకారం ఏ విపత్తుల వల్ల అధిక మరణాలు సంభవించాయి?

ఎ) వరదలు, వేగవంతమైన గాలులు బి) భూకంపాలు

సి) కరువులు డి) భూపాతాలు

**సమాధానం:** ఎ

www.sakshieducation.com